మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



పాలమూరు ప్రాజెక్టు

పనులు వేగవంతం చేయాలి

ఇరిగేషన్,ఆర్‌అండ్‌ఆర్ పనులపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 19, ప్రభాతవార్త: పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రాజెక్టు పనులపై సమీక్షించారు. ఇరిగేషన్, ఆర్‌అండ్‌ఆర్ పనుల పురోగతిపై ఆరాతీశారు. ఆర్‌అండ్‌ఆర్ పనులను అధికారులు పూర్తి చేయాలని అన్నారు. ఇంజినీరింగ్ అధికారులు అంతర్గత రోడ్లు, కమ్యూనిటీ భవనాలు మిషన్ భగీరథ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, స్పెషల్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్ పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన

రిజర్వేషన్లు ఖరారు చేయాలి

తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి :మాజీ మంత్రి

సర్వే వివరాలు పరిశీలిస్తున్న మాజీ మంత్రి

మహబూబ్‌నగర్ నవంబర్ 19 ప్రభాతవార్త : ప్రభుత్వం ఏ ఒక్క ఇంటిని వదలకుండా సర్వే నిర్వహించాలని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వానికి సూచించారు. మహబూబ్ నగర్ జిల్లా రాంచంద్రాపురం గ్రామంలో మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్‌లతో కలసి సర్వే చేస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ఏ ఒక్క ఇంటిని వదలకుండా కుటుంబ సభ్యుల వివరాలు మరియు కులము, ఉపకులం తప్పకుండా నమోదు చేయాలి, ఇంటి నంబర్ లేని ఇండ్లకు, బై నంబర్ వేసి వివరాలు నమోదు చేసుకొవాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సమగ్ర కుల గణన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఖరారు చేసి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి నవంబరు 19 ప్రభాతవార్త : జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశం నిర్వహించి. కొనుగోలు కేంద్రాలకు ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు, రైతులకు చెల్లించిన చెల్లేంపులపై వివరాలు అడిగారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన వెంటనే నిబంధనలకు అనుగుణంగా తేమ శాతం ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, ఆన్లైన్ లో డాట ఎంట్రీ చేయించాలని సూచించారు. మిల్లర్ల నుండి రెండు రోజుల్లో తీసుకున్న ధాన్యానికి రశీదు తీసుకో వాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో వరి తూర్పారబట్టడానికి ఫ్యాన్ లు, టార్పలిన్‌లు, గన్ని బ్యాగులు సరిపడ కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా అమ్మిన ధాన్యానికి వెనువెంటనే డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, కో ఆపరేటివ్ అధికారి ప్రసాద్ రావు, డి.ఆర్డీఏ పి.డి ఉమాదేవి, డీపీయం అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రపంచం అంటే పసిపిల్లల ప్రపంచమే

బాలోత్సవం పిల్లల జాతరలో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

కల్వకుర్తి,నవంబరు 19 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో పట్టణంలో బాలోత్సవం పిల్లల జాతర ముగింపు సభలో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న పాల్గొని మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రలు పిల్లలకు బో ధించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదని అంబేద్కర్, లెనిన్,నెల్సన్ మండేలా, మహాత్మా గాంధీ, వివేకానంద లాంటి గొప్ప గొప్ప మేధావు లు సైంటిస్టులు శాస్త్రవేత్తలు గొప్ప సామాజిక వేత్తలు స్వతంత్ర పోరాట యోధులు లాంటి మంచి సమాజం కోసం ప్రజ ల కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్ప గొప్ప వాళ్ళ జీవిత చరిత్రలు పిల్లలకు బోధిం చాలని, పిల్లల స్థాయికి దిగి పాఠాలు బోధించి నేర్పిన ఉపాధ్యాయులే ఉత్తమ ఉపా ధ్యాయులని కొనియాడారు.ఈకార్యక్రమంలో పురచైర్మన్ సత్యం,వైస్‌చైర్మన్ షాహిద్, కన్వీనర్ చెన్నయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభం

జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

డిసెంబర్ 7 దాకా కొనసాగనున్న కళాయాత్ర ఉత్సవాలు

జెండా ఊపి వాహనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

నారాయణపేట టౌన్, నవంబరు 19 ప్రభాతవార్త : ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయగా మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. ప్రజా విజయోత్సవాలు 19.11.2024 నుండి 07.12.2024 జిల్లాలోని నారాయణపేట, మక్తల్,కోస్గి,మున్సిపాలిటీలు, 13 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేయనున్నారు. అన్ని మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో, ప్రతి మండలం నుంచి మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం ఏ రషీద్, ఈ. డి. ఎస్. సి. కార్పొరేషన్ ఖలీల్,తెలంగాణ సాంస్కృతిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం

రైతులతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



వీడియో కాన్ఫరెన్స్‌లో ఏఓ, ఏఈఓ, రైతులు

వెల్దండ,నవంబరు19 ప్రభాతవార్త:వెల్దండ మండల పరిధిలోని రాచూరు గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులతో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే పత్తి, వరి విక్రయించాలని, దళారుల నమ్మి మోసపోకూడదని అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పొలాలలో ఓరి కొయ్యల అవశేషాలను కాల్చకుండా ఎస్.ఎస్.పి. యూరి యా ఉపయోగించి డి కంపోజ్ చేస్తే పర్యావరణాన్ని కాపాడడంతో పాటు భవిష్యత్తు లో పంటల దిగుబడి పెరుగుతుందన్నారు. ఎస్ ఎస్ పి వాడకం వలన పోషకాలు అందుబాటులోకి రావడం ఫాస్ఫరస్, సల్ఫర్, పంటలకు ఉపయోగకరంగా మారు తాయి. మట్టి నాణ్యత పెంపు మట్టిలో జీవాసత్వం పెరిగి ఉత్పాదకం పెరుగుతుం దని, ఖర్చు తగ్గింపు రసాయన ఎరువుల అవసరం తగ్గుతుంది. పర్యావరణానికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శోభారాణి, ఏఈఓ సురేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

రైల్వే డబుల్‌లైన్ పనులను పరిశీలించిన రైల్వే డీఆర్ఎం

సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకుల వినతి

దేవరకద్రలో రైల్వే డీఆర్ఎంకు సమస్యలు వివరిస్తున్న నాయకులు

దేవరకద్ర,నవంబరు 19 ప్రభాతవార్త: రైల్వే డబుల్ లైన్ పనుల పరిశీలనకు రైల్వే డీఆర్ఎం లోకేశ్‌విఘ్నోయ్ మంగళవారం దేవరకద్రకు వచ్చారు.ఇదివరకే హైద్రాబాద్ నుండి మహబూబ్‌నగర్ వరకు రైల్వే డబుల్‌లైన్ పనులు పూర్తయ్యాయి.అయితే మహబూబ్‌నగర్ నుండి డోన్ వరకు ఈ పనులు జరుగాల్సి ఉంది. దీంతో మహబూబ్‌నగర్ నుండి డోన్ వరకు అట్టి పనుల ప్రారంభానికి మహబూబ్‌నగర్ నుండి దేవరకద్ర వరకు జరుగాల్సిన అట్టి పనులను రైల్వే డీఆర్ఎం లోకేశ్‌విఘ్నోయ్ పరిశీలన నిమిత్తం దేవరకద్రకు వచ్చారు.ఈ సందర్భంగా దేవరకద్రకు వచ్చిన రైల్వే డీఆర్ఎంకు కాంగ్రేస్ నాయకులు కలసి పలు రైల్వే సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు కొండ గోవర్ధన్‌రెడ్డి,కొండ అంజన్‌కుమార్‌రెడ్డి,ఫారూఖ్,గొల్లశ్రీను తదతర పట్టణప్రజలు పాల్గొన్నారు.

అప్పులు తీర్చడమే సరిపోయింది

- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి పాపం బీఆర్ఎస్‌దే
- కొల్లాపూర్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తా
- విద్య,వైద్యం,పారిశ్రామికంగా అగ్రగామిగా నిలుపుదాం
- మీడియాతో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవంలో మంత్రి జూపల్లి

వీపనగండ్ల, నవంబరు 19, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనతి కాలంలోనే గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు తీర్చడానికే సరిపోయిందని ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వీపనగండ్ల మండల కేంద్రానికి వరి కొనుగోలు కేంద్రం ప్రారంభానికి వచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత గ్యారెంటీలలో కొన్ని ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని, కొన్ని పథకాలు ప్రారంభ దశలో ఉన్నాయని పేర్కొన్నారు. గ్యారెంటీలు అమలు చేయడానికి పూర్తి స్థాయిలో ప్రయత్నం జరుగుతుందన్నారు. మహిళలకు ఇచ్చిన ఫ్రీ బస్సు హామీ, గృహ అవసరాల కోసం 200యూనిట్ల ఉచిత కరెంట్, రెండు లక్షల రైతు రుణమాఫీ చేశామని తెలిపారు. ఇంకా కొంత రైతులకు రుణమాఫీ కావాల్సి ఉన్నది అతి త్వరలోనే అదీ పూర్తి చేస్తాం అని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి పేదలకు క్షేత్ర స్థాయిలో అమలు చేసేతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానంగా గత ప్రభుత్వం చేసిన అప్పుల మూలంగా రూ.40 వేల కోట్ల బకాయిలు చెల్లించవలసిన వస్తున్నదని లక్ష కోట్ల అప్పులు చేసి ఇచ్చిన పాపం గత బిఆర్ఎస్ ప్రభుత్వానిది మండిపడ్డారు. అవినీతి అరికట్టక పోగా అప్పులలో రాష్ట్ర ప్రజలను ముంచిందని ఆరోపించారు. అయితే ప్రస్తుతం ప్రధానంగా నిరుద్యోగం, ఇందిరమ్మ ఇండ్లు, పాలమూరు లిఫ్ట్, నది జలాల అంశాలు ఈ సమస్యలు చాలా ఉన్నాయని మంత్రి వివరించారు.

తెలంగాణ మంత్రిగా ఎక్సైజ్, టూరిజం మంత్రిగా రెండు శాఖలు సంతృప్తికరంగానే ఉన్నాయని, అయితే ఆర్థిక పరంగా రాష్ట్ర ప్రభుత్వంతో బడ్జెట్ లేకపోవడం వల్ల కొంత ఇబ్బందిగా ఉందన్నారు. ఆర్థిక వనరులను టూరిజం దానికి సమకూర్చుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఇప్పటివరకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మంత్రిగా కొల్లాపూర్ నియోజక వర్గానికి చాలా చేయాల్సి ఉందని, ప్రధానంగా విద్య పైన దృష్టి సారించడం జరిగిందని, అందులో భాగంగానే రూ.120 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయించామని, జటప్రోలు గ్రామంలో నెలకొల్పడానికి నిర్ణయించామన్నారు. భవిష్యత్తులో కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో ప్రయత్నిస్తున్నామని గ్రామాలలో తాగు సాగునీరు ఏవైతే పెండింగ్ లో ఉన్నవో వాటిని కూడా పూర్తి చేయడానికి ప్రయత్నం కొనసాగుతుందన్నారు. అదేవిధంగా మరమ్మతులకు నోచుకోలే పూర్తికాని కాలువలు పూర్తి చేస్తామని, స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి అవకాశాలతోపాటు యువతకు కొప్పునూరు ప్రాంతంలో 75 ఎకరాలలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో టూరిజం పై పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేటందుకోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మంత్రిగా తాను రాష్ట్ర మొత్తంలో పర్యటించాల్సి ఉన్నందునా కొంత నియోజకవర్గంలో ప్రజలకు దూరం అయితున్నందుకు తనకు కూఆ ఇబ్బంది ఉందన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధి కోసం విద్య వైద్యం రోడ్లు పరిశ్రమలు తదితర సమస్యలపై కృషి చేస్తానని కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు

- ప్రజాపాలన కళాయాత్ర ప్రారంభం
- జెండా ఊపి కళాయాత్ర వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్
- డిసెంబర్ 7 వరకు జిల్లా వ్యాప్తంగా కొనసాగనున్న కళాయాత్ర ఉత్సవాలు
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 19 ప్రభాతవార్త:ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్లతో సిద్ధం చేశారు. మంగళవారం నాగర్‌కర్నూల్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జెండా ఊపి కళాయాత్ర వాహనాన్ని ప్రారంభించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు ఈనెల 19-11-2024నుంచి డిసెంబర్07-12-2024 వరకు జిల్లాలోని 04మున్సిపాలిటీలు,20మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్ల, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, స్కిల్ డెవలప్మెంట్‌పై నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట మున్సిపాలిటీలతో పాటు, 20 మండలాల్లోని మండలానికి మూడు గ్రామాల చొప్పున ఎంపిక చేసిన మేజర్ గ్రామ పంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న పథకాలపై కళాకారులు ప్రజలకు వివరించి, ప్రచారం చేయనున్నారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7వ తేదీ నాటికి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలను తెలంగాణ సాంస్కృతిక కళాకారులు గ్రామ గ్రామాన ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వ పథకాల లబ్ధి అంశాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు కళాకారులు విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కళాజాత బృందాన్ని సూచించారు. జిల్లాలోని ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిగా అవగాహన చేసుకుని సద్వినియోగం చేసుకునేందుకు ఇది ఒక మంచి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు ప్రతి మండలం నుండి ఎంపిక చేసిన మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పౌర సంబంధాల అధికారి కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, డిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాజాత బృందం సభ్యులు భాస్కర్, శివ, జెల్లి కృష్ణ, పార్వతమ్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలుగవద్దు

పత్తి కొనుగోళ్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్, మార్కెట్ చైర్మన్ దొడ్డప్ప

గద్వాల, నవంబరు 19 ప్రభాతవార్త : పత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా టోకెన్లు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం ఉండవల్లి శివారులోని వరసిద్ధి వినాయక పత్తి మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిల్లులో రైతులు తెచ్చిన పత్తి నాణ్యతను పరిశీలించారు. ప్రత్యేకంగా పత్తి తేమ శాతాన్ని తేమమీటర్ ద్వారా తనిఖీ చేశారు. రైతులు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కొనుగోలు కేంద్రాలకు పత్తిని ఆరబెట్టి తీసుకొని వస్తే గిట్టుబాటు ధర లభిస్తుంది అన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ పెరగకుండా రైతులకు టోకెన్లు జారీ చేయాలని, టోకెన్‌లో సూచించిన విధంగా ఆయా తేదీలలో మాత్రమే రైతులు మిల్లులోకి అనుమతించి కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసి, సేకరించిన ప్రతి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అలాగే రైతుల వివరాలు తెలిపే చార్ట్ సిద్ధం చేయాలని, అందులో రైతుల సంఖ్య, వారు కలిగి ఉన్న పత్తి పరిమాణం, రైతు పేరు, ఫోన్ నంబర్, ఎకరాల సంఖ్య, మిల్లుకు తీసుకువచ్చే పత్తి పరిమాణం వంటి వివరాలు ఉండాలి వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. ఈ జాబితాను మార్కెటింగ్ అధికారి, పోలీసు శాఖ, సీసీఐ అధికారులకు, మిల్లర్లకు అందజేయాలని, జాబితాలో ఉన్న వివరాల ఆధారంగా మాత్రమే రైతులను మిల్లులోకి అనుమతించాలని అన్నారు. ప్రతి రైతును ఒక రోజు ముందు ఫోన్ ద్వారా సంప్రదించి, వారి పత్తిని మిల్లుకు తీసుకొని రావలసిందిగా తెలియజేయాలని అన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి పత్తి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, సీ.సి.ఐ. ప్రతినిధి రాహుల్, సంబంధిత అధికారులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నేడు కురుమూర్తికి హరీష్ రావు రాక

చిన్న చింతకుంట, నవంబరు 19 ప్రభాతవార్త: మండలంలోని అమ్మాపూర్ సమీ పాన కాంచన గుహలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దర్శనానికి మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే పి హరీష్ రావు రానున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కోట రాము మంగళవారం తెలిపారు .హరీష్ రావు తో పాటు మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ,జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు దర్శనానికి రానున్నట్లు ఆయన తెలిపారు.నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తు భవిష్యత్తు బంగారు మయం..

క్రీడాకారులతో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్,నవంబరు 19 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ తమ విద్యార్థి దశ నుంచే క్రీడల్లో విశేషంగా రాణిస్తే వారి భవిష్యత్తు బంగారుమయం అవుతుందని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మక్తల్ మండలంలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిడి బి.రూప ఆధ్వర్యంలో ఈ నెల 13 నుండి జరుగుతున్న తెలంగాణ 43వ జాతీయ జూనియర్ బాల బాలికల ఖో ఖో శిక్షణ శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించి, తెలంగాణ ఖో ఖో జాతీయ బాలబాలికల జట్ల క్రీడాకారులను, క్రీడాకారిణులను పరిచయం చేసుకొని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఉంటాయని అన్నారు. మారుమూల గ్రామమైన కర్నిలో జాతీయ స్థాయి ఖోఖో శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్న పాఠశాల పీడీ బి.రూపను అభినందిస్తూ ఒక మహిళ ధైర్యం చేసి ఈ గ్రామంలో జాతీయ స్థాయి ఖోఖో శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడము అభినందనీయమన్నారు.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహగౌడ్ మాట్లాడుతూ.. క్రీడాకారులకు క్రీడలకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని,వారు జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ఖో ఖో అకాడమీ కోచులు రంజిత్,సతీష్ మాట్లాడుతూ ఈశిక్షణా శిబిరంలో జాతీయ స్థాయి 20మంది బాలికలు, 20మంది బాలురు మెరుగైన శిక్షణ పొందుతున్నారని, శిబిరానికి ఖర్చు దాదాపు రెండు లక్షల 50 వేలు ఖర్చు అవుతుందని దాతలు ముందుకొచ్చి ఆర్థిక సహకారాన్ని అందించాలని కోరారు.ఈకార్యక్రమంలో మక్తల్ మాజీ మార్కెట్ కమి టీ చైర్మన్ పి. నరసింహ గౌడ్, ఖో ఖో జిల్లా ఉపాధ్యక్షుడు బి.గోపా లం, పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ బి. నారాయణ రెడ్డి, వసంత్ గౌడ్, మాజీ ఎంపీటీసిలు మారుతి గౌడ్, రంగప్ప,గంగాధర్,పారేవుల అశిరెడ్డి, వెంకట్రాములు గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, వాకిటి వెంకటేష్, నరసింహ, గ్రామ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజా పాలన ప్రారంభించి ఏడాది పూర్తి

కళా యాత్రను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

వనపర్తి ప్రతినిధి నవంబరు 19 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రారంభించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్రను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కోరారు. ప్రజా పాలన ద్వారా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ఏడాది పూర్తి అయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నవంబర్ 19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్ర నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలక్టర్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లుతో కలిసి ఐ.డి.ఓ.సి ప్రాంగణం నుంచి ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పౌర సంబంధాల అధికారి, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ప్రజా పాలన ద్వారా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై ప్రజలకు ఆట పాట ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాకారులు నవంబర్ 19 నుండి డిసెంబర్ 7 వరకు రోజుకు 3 ప్రోగ్రాంల చొప్పున 57 ప్రోగ్రాములు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కళా యాత్ర ఒక నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం కొనసాగుతుందని ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరిస్తుందన్నారు. అదేవిధంగా డిసెంబర్ 6వ తేదీన రాష్ట్ర సాంస్కృతిక శాఖ నుంచి అంతాదుల నాగరాజు కళా బృందం వనపర్తి జిల్లాలో భారీ కళా ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో, మండలాలు, మున్సిపాలిటీల్లో నిర్వహించే సాంస్కృతిక కళాయాత్ర కార్యక

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఉప్పునుంతల, నవంబరు 19 ప్రభాతవార్త: నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణానికి సమీపంలో ఉన్న ఆక్స్‌ఫర్డ్ మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి అండర్ 14 బాలుర విభాగంలో టోర్నమెంట్ లో ప్రతిభా కనబరిచిన దేవేందర్ ను మంగళవారం పాఠశాల హెడ్మాస్టర్ ఎన్ని గంటి శేఖర్, శశిరేఖ లు ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాస్థాయిలో చే గుంట లో జరిగిన అండర్ 14 బాలుర విభాగంలో టోర్నమెంట్ లో ఎస్ దేవేందర్ జిల్లాస్థాయిలో ఎంపిక కావడం పట్ల పాఠశాల హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందు కునే విధంగా విద్యార్థులను ప్రోత్సహిస్తామని ఆయన అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థి దేవేందర్ ను అభినందించిన వారిలో పాఠశాల హెడ్మాస్టర్ శేఖర్, శశిరేఖ, పిఇటి రాజు, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో రవీందర్

పెబ్బేర్ నవంబరు 19 ప్రభాతవార్త : పెబ్బేరు మండల రంగాపురం గ్రామపంచాయతీలో 2024, 25 సంవత్సరమునకు ప్రతి గ్రామ పంచాయతీ నందు నర్సరీలు పెంచుట. ఈ సంవత్సరంనకు మన మండలంనకు ఒక్క లక్ష 57,200 మొక్కల్ని పెంచుటకు ఆమోదం తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో ప్రస్తుతము మట్టి సేకరించడం, పూర్తి అయినది ప్రస్తుతం అన్ని గ్రామ పంచాయతీలలో బ్యాగ్ ఫిల్లింగ్ చేయడం జరుగుతున్నది. అందులో భాగంగా మంగళవారం రంగాపురం గ్రామపంచాయతీ పరిధిలో నర్సరీను పరిశీలించడం అక్కడ బ్యాగ్ నింపడం చేయడం జరుగుచున్నది. ఈ గ్రామ పంచాయతీకి 9 వేలు మొక్కలు పెంచుటకు నిర్ణయించరు. అదేవిధంగా మండలం మొత్తంలో 36,600 మొక్కలు కన్వర్షన్ చేయుటకు, 45,400 మొక్కల మెయింటెనెన్స్ చేయవలెను. ఎంపీడీవో రవీంద్ర పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ టెక్నికల్ అసిస్టెంట్ నర్సింహారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్సు సులోచనమ్మ, రాము ఉపాధి కూలీలు పాల్గొనడం జరిగినది.

నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో రవీందర్

చిన్న పిల్లల ఉచిత గుండె వ్యాదుల వైద్య శిభిరం

జిల్లా వైద్యాధికారి డాక్టర్ సిద్ధప్ప

గద్వాల, నవంబరు 19 ప్రభాతవార్త : ఈనెల 22న, శుక్రవారం ఉచిత చిన్నపిల్లల గుండె వ్యాధుల వైద్య శిబిరము నిర్వహించనున్నట్లు జిల్లా వైద్యశాఖ అధికారి సిద్ధప్ప ఒక ప్రకటనలో తెలిపారు. హృదయ ఫౌండేషన్ హైదరాబాద్ వారు గద్వాల పట్టణంలోని దూద్ దవాఖానా (కేశమ్మ మెమోరియల్ ఆసుపత్రి)లో నిర్వహించబడుతుందని, ఈ శిబిరము ఎన్ఎండి(నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్) వారి సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో 0-16 సంవత్సరాల పిల్లలకు గుండె సంబంధ పరీక్షలు నిర్వహించబడును అవసరమైన వారికి 2 డి ఈసిహెచ్ఓ పరీక్షలు ఉచితంగా చేయబడును. ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప ప్రకటనలో పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9121276741 పద్మాకర్ రావు ను సంప్రదించాలన్నారు.

హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం

ధర్మజాగరణ జిల్లా ప్రముఖ్ శ్రీనివాసులు

చిన్నచింతకుంట, నవంబరు 19 ప్రభాతవార్త: హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునే బాధ్యత ప్రతి హిందువుపై ఉందని జిల్లా ధర్మ జాగరణ సమితి ప్రచారక్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి హిందూ చైతన్య రథయాత్ర చేరుకోవడంతో గ్రామ సమీపంలోని శ్రీ సరస్వతి మాత దేవాలయం నుంచి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ అక్కడి నుండి భజన కీర్తనలతో పురవీధుల గుండా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి చేర్చారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ సంస్కృతికి, సంప్రదాయాలను హేళన చేసేవారు ఎక్కువ అయ్యారని అలాంటి వారి నుంచి జాగ్రత్తగా ఉండాలన్నారు. నేడు గ్రామీణ ప్రాంతాల్లో అమాయక హిందువులను ఆసరా చేసుకుని మతమార్పిడులు చేస్తున్నారని ఇలాంటి వాటిపై హిందువులు అప్రమత్తంగా ఉండాలన్నారు. హిందువులను జాగృతం చేసేందుకే హిందూ చైతన్య రథయాత్రను గ్రామ గ్రామాన నిర్వహిస్తున్నామని దీని ద్వారా హిందువులకు హిందూ సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తూ మత మార్పిడి చేసేవారి నుంచి అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ జాగరణ గృహస్తు ప్రచారక్ కృష్ణయ్య, సభ్యులు వెంకటరెడ్డి, తిరుపతయ్య, వి హెచ్ పి నేతలు శివయ్య, ఆర్ఎస్ఎస్ ప్రచార ప్రముఖ శంకరయ్య, సత్సంగ సభ్యులు ఎస్ రమేష్, కుమ్మరి గోవర్ధన్, కురువ రమేష్, దశరథ్, గొల్ల శ్రీకాంత్ ,భోగం బాలరాజ్, అంజయ్యచారి, మత్క శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

హిందూ చైతన్య యాత్రలో పాల్గొన్న భక్తులు

డిసెంబర్ 3న దివ్యాంగులకు క్రీడల పోటీలు

గద్వాల, నవంబరు 19 ప్రభాతవార్త : డిసెంబర్ 3 న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని దివ్యాంగులకు గద్వాల జిల్లాలోని ఇండోర్ స్టేడియం చింతలపేట నందు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ అధికారి సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలు ఈనెల 22న ఉదయం 9:00 గంటలకు దివ్యాంగుల జూనియర్స్ (10-17 సం.) బాల బాలికలు, సీనియర్ (1835 సం.) స్త్రీ పురుషులకు వేరువేరుగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు, పోటీలో పాల్గొనే దివ్యాంగులు పుట్టిన తేదీ నిర్ధారణ ధ్రువీకరణ కోసం ఏదైనా ఒక ఐడి కార్డు, ఆధార్, సదరం స్టడీ సర్టిఫికెట్ తీసుకొని రావాలని తెలిపారు. పరుగు పందెంలో పాల్గొనేవారు ఎవరి ట్రై సైకిల్ వారే తెచ్చుకోవాలని తెలిపారు. జిల్లాలోని శారీరక, అంధ, బధిర, మనసిక దివ్యాంగులు, దివ్యాంగుల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆమె కోరారు.

ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థులకు ఉచిత శిక్షణ

గద్వాల, నవంబరు 19 ప్రభాతవార్త : విదేశాలలో ఉన్నత విద్యకు వెళ్ళే విద్యార్థులకు ఐఈఎల్ట ఎస్, జిఆర్ఈ టిఓఎఫ్ఈఎల్ వంటి అర్హత పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అర్హులైన మైనార్టీ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు ,జైన్, బుద్ధిష్ట్) విద్యార్థులు ఆన్లైన్ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్‌చేసిన తమ దరఖాస్తులతో పాటు ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ మెమో, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్ (2) జత చేసి ఈనెల 30వ తేదీ సాయంత్రం 4.00 గంటల లోపు తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, 3వ ఫ్లోర్, జామియా నిజామీయా కాంప్లెక్స్, గన్ ఫౌండరీ, అబిడ్స్, హైదరాబాద్ నందు సమర్పించవలసిందిగా తెలిపారు. ఇతర వివరములకు ఫోన్ నెంబర్ 040-23236112 సంప్రదించగలరు.

భక్తి శ్రద్ధలతో గురు గాయత్రి సామూహిక హోమం

నారాయణపేట టౌన్, నవంబరు 18 ప్రభాతవార్త : నారాయణపేట పట్టణం లోని సుభాష్ రోడ్‌లో గల సద్గురు అవధూత నరసింహ స్వామి వారి 133వ ఆరాధన మహోత్సవాలను మంగళవారం మఠం కమిటి సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రో చ్చారాణాలతో గురు గాయత్రి సామూహిక హోమం రుద్రాభిషేకం, సామూహిక కుంకుమార్చన, నైవేద్యం, మహా మంగళ హారతి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో మఠం కమిటీ సభ్యులు మహిళలు భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

సామూహిక హోమం నిర్వహిస్తున్న దృశ్యం

గొర్రెల కాపరిని ఆదుకోండి

మక్తల్, నవంబరు 19 ప్రభాత వార్త : మక్తల్ పట్టణానికి చెందిన గట్టు నరసింహులు అనే గొర్రెల కాపరికి చెందిన గొర్రెల మందపై ఇటీవల పిచ్చికుక్కలు దాడి చేయడంతో 63 గొర్రెలు మృతి చెంది తీవ్రంగా నష్టపోయాడని, ప్రభుత్వం ఈ ఘటనపై స్పందించి తక్షణమే బాధితుడిని ఆదుకోవాలని మాజీ ఎంపిటిసి కోళ్ల వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మక్తల్ తాసిల్దార్ సతీష్ కుమార్ ను బాధితుడుతో పాటు ప్రత్యేకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని బీసీ కాలనీ సమీపంలో ఈనెల 17న గొర్రెల మందను నిలిపి ఉంచగా గొర్రెలపై పిచ్చి కుక్క దాడి చేసి 38 గొర్రెలను చంపడం జరిగిందన్నారు. మళ్లీ అదే ప్రాంతంలో ఈనెల 18న పిచ్చికుక్క దాడి చేయడంతో మరో 25 గొర్రెలు చెందడం జరిగిందన్నారు. మృతి చెందిన 63 గొర్రెల విలువ దాదాపు నాలుగు లక్షల రూ. 50 వేల ఉంటుందని ఆయన అన్నారు. బాధితుడి జీవనాధారమైన గొర్రెలు మృతి చెందడంతో అతని కుటుంబం రోడ్డున పడే పరిస్థితి నెలకొందని అన్నారు. తక్షణమే బాధితుడిని ఆదుకొని తగిన న్యాయం చేయాలని కోరారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి

ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

పూలమాలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

అమరచింతలో స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

మక్తల్ టౌన్, నవంబరు 19ప్రభాతవార్త: మక్తల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 107వ జయంతి పురస్కరించుకొని ఘనంగా పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంలో ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడడం జరిగింది, పాలనపరంగా ఎన్నోసంచనల నిర్ణయాలు ఇందిరాగాంధీ తీసుకున్నారు బ్యాంకులను జాతీయం చేయడం, సంస్థానా దిశలకు ఇచ్చే భరణాలను రద్దుచేయడం, అనుపరీక్షలకు అనుమతి ఇవ్వడం, బంగ్లాదేశ్ అవతరణకు సైన్య సహకారం అందించడం వంటి పళ్ళు సంచలనాత్మక నిర్ణయాలు ఇందిరాగాంధీ సాహస పూరిత వ్యక్తిత్వానికి అద్దం పడతాయి, దాదాపుగా ఇందిరాగాంధీ గారు 17 సంవత్సరాలు సుదీర్ఘ కాలం పాటు ప్రధానిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు, ఉక్కు మనిషిగా, దీరవనితగా దుర్గామాతగా పేరుగాంచడం జరిగింది, పేద ప్రజల కోసం అహర్నిశలు శ్రమించి తన ప్రాణాలను సైతం దేశం కోసం అర్పించిన గొప్ప నాయకురాలు, ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాల కొరకు పాటుపడిన మహోన్నత నాయకురాలు ఆమె ఆశయాల సాధన కొరకు పాటుపడాలని పార్టీ శ్రేణులతో కోరడం జరిగింది. ఈ కర్య క్రమంలో బి.చంద్రకాంత్ గౌడ్ జి.లక్ష్మారెడ్డి, కట్ట సురేష్ కుమార్ గుప్తా, గొల్లపల్లి నారాయణ, కె.నాగేందర్, ఏ. రవికుమార్, కట్ట వెంకటేష్, వల్లంపల్లి లక్ష్మణ్, పి.నర్సింలు, కావలి తాయప్ప, కర్రెన అంజప్ప, వాకిటి శ్యామ్, మహమ్మద్ ఫయాజ్, బహదూర్, ఓబులేష్, నరసింహ, కల్లూరి గోవర్ధన్, మెకానిక్ రాము, నయుం, శేఖర్‌రెడ్డి ,అశోక్, చందాపురం లక్ష్మన్న, రాములు పాల్గొన్నారు.

ఉప్పునుంతల, నవంబరు 19 ప్రభాతవార్త: స్వర్గీయ ఇందిరా గాంధీ 127వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అచ్చంపేట పట్టణంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గరీబ్ హఠావో పేరుతో పేదల ఆకలి తీర్చిన అన్నపూర్ణ దొరతనం జమీందారీ వ్యవస్థను అంతం చేసిన వీరవనితని పలువురు కొనియాడారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం, మాజీ ఎంపిటిసి కో ఆప్షన్ నెంబర్ రాములు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం రఘురాం, ఐ ఎన్ టి యు సి తాలుక అధ్యక్షుడు మహబూబ్ అలీ, మహిళా అధ్యక్షురాలు సుశీల, కౌన్సిలర్లు ఆకుల వెంకటేష్, వెంకటయ్య, శ్రీనివాసులు, యుగంధర్, రాఘవులు, బాల్ రాజ్, కో ఆప్షన్ మెంబర్ ఖాదర్, సాదిక్, చోటే మియా, ఆది పాషా, నిజాం, అమీర్ రఫీ, సుంకరి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత నవంబరు 19 ప్రభాతవార్త : అమరచింత మున్సిపల్ కేంద్రంలోని మంగళవారం మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 107 జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చిత్రపటానికి డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ పూలమాలలు వేసి ఘన నివాళిఅర్పించారు. భారతదేశ మొట్ట మొదటి మహిళా ప్రధానమంత్రిగా 15సంవత్సరాలు ప్రధానమంత్రి పదవి చేపట్టి బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలతో పాటు దేశ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లిన ఘనత ఇందిరమ్మకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు అరుణ్‌కుమార్, కేజీ మహేందర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీలు మహంకాళి ,విష్ణు, తిరుమలేష్, పోసిరి గారి విష్ణు, అనుమంతు నాయక్ ,ప్రకాశం శ్యామ్, కురుమూర్తి, పురం రాజేశ్వర్ రెడ్డి ,మహిపాల్ ,ముని ,తౌఫిక్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు నవంబరు 19 ప్రభాతవార్త : భారతదేశ మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరాగాంధీ సేవలు దేశంలో చిరస్మరణీయంగా నిలిచిపోయాయని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు రహమతుల్లా తదితరులు అన్నారు ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బ్యాంకులను జాతీయం చేసి గరీబి హఠావో అని నినాదంతో పేదరిక నిర్మూలన కోసం అహర్నిశలు కృషిచేసిన ఇందిరాగాంధీ ఆశయాలు కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మఖ్తల్ నియోజకవర్గం అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ,ఆత్మకూర్ పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు ,కాంగ్రెస్ నాయకులు గణేష్ ,కుర్చీద్ ,శ్రీనివాసులు, వెంకటన్న, రహమతుల్లా తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తకోట నవంబరు 19 ప్రభాతవార్త : కొత్తకోట మండలం కేంద్రంలోని చౌరస్తా లో భారత రత్న, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బ్యాంకుల జాతీయికరణ చేసి బీదలకు ఆర్థిక ఫలాలు అందేలా చేసారని, గరిబి హఠావో నినాదం తో పేదరిక నిర్ములకు ఎంతో కృషిచేసారని గుర్తు చేశారు. గరీబి హటావో అనే నినాదంతో, ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలని ఉద్దేశంతో ప్రతి పెదవానికి ఇల్లు నిర్మించింది, 1968లో జాతీయ విద్యా విధానం తీసుకొచ్చి విద్యారంగాన్ని డెవలప్మెంట్ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీడీసి ఛైర్మన్ గొల్ల బాబు, మండల అధ్యక్షుడు నాగారపు బీచుపల్లి, టౌన్ అధ్యక్షులు పోతుల పల్లి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ పీజే బాబు, మాజీ ఉప సర్పంచ్ ఎన్ జే బోయేజ్, మండల కార్యదర్శి ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ సలీమ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, డైరెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జేఎం మిషేఖ్, మాజీ సర్పంచ్ శివరామ్, నేర్విన్ మాజీ సర్పంచ్ విశ్వనాథం, పెయింట రాములు, సాయిల్ గౌడ్, బాల్ రెడ్డి, సుభాష్, మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సురేందర్ రెడ్డి, ఫిషర్ మ్యాన్ సంద వెంకటేష్, శంకర్, వెంకటేష్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ముస్తఫా, వలుగు మాన్ శ్యామ్, పసుపుల రమేష్ ,మొద్దు నవీన్ రెడ్డి, యూత్ అధ్యక్షులూ కరాటే శివ, మైబార్టీ టౌన్ అధ్యక్షులు ఇజాజ్ భాయ్, ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు నవంబరు 19 ప్రభాతవార్త : ఉక్కుమహిళా, భారత రత్న, భారత దేశ 3వ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా పెబ్బేరు సుభాష్ చౌరస్తా లో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం నేతలు మాట్లాడుతూ ఇందిరా గాంధీ 3వ ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలు అందించారాని, 20 సూత్రాల ప్రణాళికతో బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సేవలు చేసారని ఘరీబి హటావో నినాదతో, సంస్కారనలలో భాగంగా సిలింగ్ చట్టం తెచ్చి నిరుపేదలకు భూములు పంపిణి చేసారని బడుగు బలహీన వర్గాల అభ్యునతే ద్యేయంగా ఇందిరమ్మ ఇండ్లు అనే పతకం నేటికీ వివిధ రాష్ట్రల్లో అమలవుతుందని. అలాంటి మహోన్నత నేత ఉగ్రవాదుల చేతుల్లో మరణించారని ఆ మెసేజ్‌లు కొనియాడారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకురాలు ఇందిరాగాంధీపెబ్బేరు. భారతరత్న, దేశ మాజీ ప్రధాని దేశం కోసం తమ జీవితాన్ని అంకితం చేస్తూ ప్రాణాలు సైతం వదిలిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి వేడుకను పెబ్బేరు పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడరు. కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారు పాకుల వెంకట్ రాములు యాదవ్ రాంపురం సహదేవుడు, మన్యం, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, వల్లపురెడ్డి రణధీర్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఎండి ముస్తాక్, విజయసింహారెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వెంకటరత్నం నాయుడు, ఎస్టి సెల్ రాజు నాయక్, వడ్డే అంజి, ఎల్ల స్వామి నాయుడు గోవిందు, పి అనిల్, నరేష్ గంధం అంజి, సాయి రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి విజయ్ గౌడ్, కోళ్ల భరత్, శాఖపురం ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మక్తల్, నవంబరు 19 ప్రభాతవార్త: భారత మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ పేద ప్రజల సంక్షేమం కోసం చేసిన కృషి, దేశ అభివృద్ధికి ఆమె అందించిన సేవలు మరువలేనివని మాజీ జడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ మక్తల్ పట్టణ అధ్యక్షులు ఏ. రవికుమార్ అన్నారు. మంగళవారం ఇందిరా గాంధీ 107 వ జయంతిని పురస్కరించుకొని మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ హయాంలో పాలనపరంగా ఎన్నో సంచనల నిర్ణయాలు తీసుకుని దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చారన్నారు. బ్యాంకులను జాతీయం చేయడం, సంస్థానాదీశులకు ఇచ్చే భరణాలను రద్దు చేయడం, అణు పరీక్షలకు అనుమతి ఇవ్వడం, బంగ్లాదేశ్ అవతరణకు సైన్య సహకారం అందించడం వంటి సంచలనాత్మక నిర్ణయాలు ఆమెకు మాత్రమే సాధ్యమయ్యాయని కొనియాడారు. నేటి తరం యువత ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ట సురేష్, కావలి తాయప్ప, గొల్లపల్లి నారాయణ, కె.నాగేందర్, కట్ట వెంకటేష్, వల్లంపల్లి లక్ష్మణ్, కర్రెన అంజప్ప, వాకిటి శ్యామ్, మహమ్మద్ ఫయాజ్, బహదూర్, ఓబులేష్, నరసింహ, కల్లూరి గోవర్ధన్, శేఖర్ రెడ్డి, అశోక్, చందాపురం లక్ష్మన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఇందిరా గాంధీ జయంతి జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలు



ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థినులు కష్ట పడి చదివితే అనుకున్నది సాధించవచ్చు

గద్వాల నవంబరు 19 ప్రభాతవార్త : విద్యార్థినిలు ఇష్టంతో కష్ట పడి చదివితే తాము అనుకున్నది సాధించవచ్చని ప్రిన్సిపల్ సినియర్ సివిల్ జడ్జి గంట కవితా దేవి అన్నారు. ఉన్నత ఉద్యోగాలు సంపాదించాలని ఆమె ఈ సందర్భంగా అన్నారు. 57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం గద్వాల గ్రంథాలయం సమీపంలో ఉన్న సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్‌లు, జడ్పిసీఈ ఓ కాంతమ్మ, డిప్యూటీ సిఈఓ, గద్వాల ఎంపిడిఓ గ్రంథాలయ కార్యదర్శి శామ్ సుంధర్లు ప్రారంభించారు. చైర్మన్ అధ్యక్షతన విద్యార్థులకు మగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గద్వాల గ్రంథాలయంలో నిరుద్యోగ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు అన్ని కాంపిటీటివ్ పుస్తకాలు అందుబాటులో ఉంచుతామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ముగ్గుల పోటీలు ఘనంగా చేస్తామని తెలిపినారు. గద్వాల అంటేనే విద్వత్ గద్వాల అని పేరుకు తగ్గట్టుగా గద్వాలలో విద్వత్ గద్వాలకు ఆ పేరు తిరిగి వచ్చేటట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి శామ్ సుందర్, గ్రంథాలయం పాలకుడు రామాంజనేయులు, గ్రంథాలయ సిబ్బంది శ్రీకాంత్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినిలు వెసిన ముగ్గులను జిల్లా జడ్జి గంట కవితా దేవి, సిఈఓ కాంతమ్మ, డిప్యూటీ సిఈఓ బాగ్యలక్ష్మి, ఎంపిడిఓ ఉమాదేవిలు పరిశీలన చేశారు. పాఠశాల విద్యార్థినిలు వేసిన ముగ్గులను, కాలేజ్ విద్యార్థినిలు వేసిన ముగ్గులు పరిశీలన చేశారు. మొదటి, ద్వితీయ, తృతీయ, బహుమతులకు ఎంపిక చేశారు. సినియర్, జూనియర్ విభాగాలలో మొత్తం 6 ముగ్గులను న్యాయమూర్తి గంట కవితా దేవి ఎంపిక చేశారు. అందరు చాలా చక్కగా ముగ్గులు వేషారని ఈ పోటీలలో పాల్గొన్న అందరికి బహుమతులు ఇవ్వాలని న్యాయమూర్తి అదేశించారు. 57 వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం మహిళలకు, విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు స్థానిక సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో నిర్వహించినట్లు జిల్లా గ్రంథాలయం చైర్మన్ నీలి శ్రీనివాసులు తెలిపారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ నేతలుగా జిల్లా జడ్జి గంట కవితా దేవి, సీఈఓ గా కాంతమ్మ, డిప్యూటీ సిఈఓ బాగ్యలక్ష్మి, గద్వాల ఎంపిడిఓ ఉమాదేవి, కోర్ట్ సిబ్బంది శోభ, లావణ్య లు వచ్చినందుకు చైర్మన్ అభినందనలు తెలిపారు. ముగ్గుల పోటీలలో గె

ఆర్ఎంపీలు రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలి

◆ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు

వనపర్తి నవంబరు19 ప్రభాతవార్త: ఆర్ఎంపీలు కేవలం రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు బుధవారం జిల్లా వైద్య అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఆర్ఎంపీల సమావేశం ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో పనిచేయుచున్న ఆర్.ఎం.పిలకు తగు జాగ్రత్తలు విధి నిర్వహణ తీరును తెలియజేస్తూ, నియమ నిబంధనలు పాటించాలని ఆదేశాలు ఇచ్చారు.ఆర్ఎంపీలుకేవలము ప్రథమ చికిత్స మాత్రమే రోగులకు అందించాలని యాంటీ బయాటిక్ మందులను రోగులకు ఎట్టి పరిస్థితులలో ఇవ్వరాదన్నారు. బయోమెడికల్ వేస్టేజ్ సరైన పద్ధతిలో నిర్మూలించాలన్నారు. ఏ విధమైన ఇంజక్షన్లను ఇవ్వరాదని ప్రవేట్ ఆసుపత్రులకు రోగులను సిఫారసు చేయరాదన్నారు. గర్భవతులను ప్రైవేటు స్కానింగ్ సెంటర్లకు సిఫారసు చేయరాదని డాక్టర్ ప్రెస్క్రిప్షన్ను ఆర్ఎంపీలు ఉపయోగించరాదని ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా పై నిబంధనలను ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వచ్చినట్లయితే. యాక్ట్ ప్రకారము చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి హెచ్చరించారు

శ్రీకురుమయ్య ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి

◆ బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్

చిన్న చింతకుంట, నవంబరు 19 ప్రభాతవార్త: పల్లె ప్రజల ఆరాధ్య దైవం శ్రీ కురుమూర్తి స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా జీవించాలని వేడుకున్నట్లు బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ తెలిపారు. మంగళవారం శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు శాలువాతో సత్కరించి ఆశీర్వచనలు ఇచ్చారు. జాతర మైదానంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పల్లె ప్రజల ఆరాధ్యుడు శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అని తెలిపారు.జాతర మైదానంలో భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయనతెలిపారు.ఇలాంటి బ్రహ్మోత్సవాలలోనే హిందూ సంస్క్ృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మం విరాజిల్లుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.బిజెపి దేశ అభివృద్ధి లక్ష్యంతో పనిచేస్తుందని ,స్థానిక ఎన్నికల్లో గెలుపోటములను సమాన దృష్టితో చూస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలనుఎండగడుతూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న మోడీకి అన్ని విధాలుగా దేశ ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు. ఆయన వెంట బిజెపి నేతలు నంబిరాజు, కందూరు రమేష్, గొడుగు అంజనేయులు, గొల్ల ఆంజనేయులు, మహేష్ తదితరులు ఉన్నారు.

పురపాలక సంఘంలో వరల్డ్ టాయిలెట్స్ డే

కల్వకుర్తి, నవంబరు19 ప్రభాతవార్త: పురపాలక సంఘం పరిధిలోని కమ్యూనిటీ టాయిలెట్‌లలో ఉత్తమ టాయిలెట్ నిర్వాహకులను పురపాలక సంఘం చైర్మన్ ఎడ్మ సత్యం సన్మానించి పోత్సహించారు.ఈ సందర్భంగా పుర చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ టాయిలెట్స్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలిఅని, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మహమ్మద్‌షేక్, వైస్ చైర్మన్ మహమ్మద్ షాహెద్, నాయకులు తాహెర్ అలీ, పుర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలుకు పలు రకాల ఆంక్షలు?

శిల్పాఘణపురం నవంబరు19 ప్రభాతవార్త: వరి ధాన్యం కొనుగోలులో వ్యవసాయ అధికారులు కొనుగోలుదారులు పలు రకాల ఆంక్షలు విధించడంతో పాటు పిఎసిఎస్ కొనుగోలుదారులు ఐకెపికి చెందినవారు, పక్షపాత ధోరణితో వ్యవహరించడంతో సన్న చిన్న కారు రైతులు తమ ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకున్నట్లు పలు గ్రామాలకు చెందిన రైతులు తెలిపారు. వరిధాన్యం కోతలు కోసి నెల రోజులు అవుతున్నదని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 12 రోజులు అవుతోందని ఇప్పటికింకా అక్కడక్కడ వరి ధాన్యం కొనుగోలు చేపట్టారని మొదట వరికొనుగోలుకు పలురకాల ఆంక్షలు విధించిన అధికారులు కొనుగోలుదారులు, గత రెండు రోజులుగా చూసి చూడనట్లు వ్యవహరించి కొనుగోలు ప్రారంభించారని పలువురు రైతులు ఆరోపణలు చేస్తున్నారు. సన్నచిన్న కారు రైతులు ఇప్పటికే పూర్తిస్థాయిలో మధ్య దళారులకు తమ వరి ధాన్యాన్ని అమ్ముకున్నారని దీంతో ప్రభుత్వం నుండి వచ్చే బోనస్ క్వింటాలకు 500 రూపాయలు నష్టపోయినట్లు వాళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపుగా కొన్ని గ్రామాల్లో ఇప్పటికే దళారులు పూర్తిస్థాయిలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేశారని అక్కడక్కడ కొద్దిపాటి ధాన్యం మిగిలిపోయింది అంటున్నారు. కొన్ని గ్రామాలలో 90శాతానికి పైగా వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకున్నట్లు రైతులు తెలిపారు. ఉన్న కొద్దిపాటి ధాన్యం అయినా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి

కల్వకుర్తి, నవంబర్ 19, ప్రభాతవార్త: భారతదేశ తొలి ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరానగర్‌లో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగిఆనంద్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్‌లు గోరటి శ్రీనివాస్, ఎజజ్, నాయకులు పాండు రెడ్డి, నానియాదవ్, గోపాల్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వెల్దండ, నవంబరు 19 ప్రభాతవార్త: భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, నాయకులు క్యాసారపు వెంకటయ్య, పుల్లయ్య, తక్కలపల్లి శేఖర్, కడారి శ్రీనివాస్ యాదవ్, ఎర్ర శ్రీను ముదిరాజ్,ముదిగొండ రమేష్, కాడురామ్ నాయక్, రమేష్ గౌడ్, కిష్టాల్, శ్రీనివాస్, భక్యనాయక్, ఎండీ సమీర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాల నవంబరు 19 ప్రభాతవార్త: దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మంగళవారం ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో ఇందిరాగాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు ,కాంగ్రెస్ ముఖ్య నాయకులు సోమనాద్రి, మహిళా జిల్లా కార్యదర్శి రాధా బజారి , మద్దిలేటి , నర్సి రెడ్డి,యూత్ కాంగ్రెస్‌అధ్యక్షులు రాజ్‌కుమార్, వేములశ్యాం , ఆదాము , ఉమాపతి నాయుడు ,అల్లా బకాష్, తిరుమలేష్,చాగాపురం అల్లా బకాష్, కొండేరు వెంకటేష్ , బీచుపల్లి రాజు , నారాయణ,నరేందర్,సీతారాముడుమరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

లింగాల, నవంబరు19 ప్రభాతవార్త:ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని మంగళవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు లింగాల మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ ఆవరణలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు ,పూజారి వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తార్, మహిళా అధ్యక్షురాలు, ఇందిరమ్మ,గిరిజన ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్, మాజీ సర్పంచ్ మల్లయ్య, తిరుపతయ్య, రాజు నాయక్, హాతిరామ్, వెంకటయ్య, హరితేజ గౌడ్, మల్లయ్య, విజయలక్ష్మి,నందిని తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి టౌన్ నవంబరు 19 ప్రభాతవార్త: భారతదేశ ఉక్కు మహిళ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ గరీబ్ హటావో నినాదంతో నిరుపేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా అండగా నిలిచారనీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిథిలుగా వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమోళి, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, కౌన్సిలర్స్, వక్స్ బోర్డు సభ్యులు, మత్స్యకార సంఘం అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనార్టీ యువజన నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపాల్ పేట నవంబరు19 ప్రభాతవార్త: గోపాల్ పేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ స్థూపం దగ్గర మంగళవారం రోజు మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ మొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్, టౌన్ అధ్యక్షుడు శివన్న, ఉపాధ్యక్షులు మంగదొడ్డి నాగ శేషు యాదవ్, మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, కేతేపల్లి వెంకటయ్య, వనపర్తి జిల్లా ఆర్టిఐ చైర్మన్ కొంకి రమేష్, మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య,బ్యాగారి శాంతయ్య,గాజులగోదండం,ఉప్పరియాదగిరి,ప్రసాద్,తెలుగు బాలయ్య,కొంకలి వెంకటేష్ ,శ్రీనివాసులు,రాములు,పోల్కేపాడు వెంకటస్వామి,శ్రీరాములు,శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ సీనియర్, యువజన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు తప్పనిసరిగా నిర్మించుకోవాలి

◆ నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, నవంబరు 19 ప్రభాతవార్త: జిల్లాలోని ప్రతీ ఇంటికి తప్పనిసరిగా మరుగు దొడ్డి ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్‌లో మంగళవారం అంతర్జాతీయ మరుగు దొడ్ల దినోత్సవం సందర్భంగా డీడబ్ల్యూ ఎస్ ఎం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్లు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మరుగు దొడ్డిని నిర్మించుకునే విధంగా వర్కర్లు వారికి అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలోని అన్ని గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. జిల్లాలోని గ్రామాల వారీగా మంజూరైన మరుగుదొడ్లు,విడుదల చేసిన నిధుల వివరాలను అధికారులు ఎజెండా ద్వారా వెల్లడించారు. అనంతరం నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన మల్టీపర్పస్ వర్కర్స్

మాట్లాడుతున్న నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

భారతమ్మ, జాజాపూర్ గ్రామానికి చెందిన మణెమ్మ, ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన సిద్ధిరాములు, అభంగాపూర్ గ్రామానికి చెందిన కనకప్పను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, డిఆర్‌డిఓ మొగులప్ప. డిపిఓ కృష్ణ, డిఇఓ అబ్దుల్ ఘని, జిల్లా వైద్యానికి శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి,డిపిఆర్‌ఓ రషీద్, డీఏవో జాన్ సుధాకర్,డిడబ్ల్యుఓ జయ, ఎంపీడీవో సుదర్శన్, ఎంఈఓ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్లు వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి నవంబరు 19 ప్రభాతవార్త: తహసిల్దార్లు ప్రతిరోజు తమ మండల పరిధిలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మూడింటిని సందర్శించి,కొనుగోళ్లు జరుగుతున్న తీరును పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి తహసిల్దార్లతో ధాన్యం కొనుగోళ్ల అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పని సక్రమంగా నడుస్తుందా లేదా పర్యవేక్షణ చేయాలన్నారు. మిల్లర్లు ధాన్యం దింపుకున్న తర్వాత తప్పకుండా రసీదు పత్రాన్ని ఫోటో తీసి పిపిసికి పంపుతున్నారా లేదా తనిఖీ చేయాలన్నారు. వారు ఫోటో పంపితేనే రైతులకి సకాలంలో నగదు అందుతుందని, లేదంటే రైతులకునగదు అందడంలోఆలస్యం అవుతుందని చెప్పారు. కాబట్టి రైతులకుఇబ్బంది కలగకుండా మిల్లులను సందర్శించి మిల్లర్లు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

ధాన్యం అన్లోడ్ చేసుకున్నట్లుగారసీదు ఫోటో పంపుతు న్నారా లేదా అనేది తనిఖీ చేయాలన్నారు. వరిధాన్యం మిల్లుకు పంపిన తర్వాత,అక్కడ అన్లోడ్ కాకపోతేఎందుకు కాలేదో ఆరా తీయాలన్నారు. సమావేశంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, సివిల్ సప్లై డిఎం వై పీ రమేష్, తాసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించాలి

● వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి క్రైమ్ నవంబరు 19 ప్రభాతవార్త: ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించాలని జిల్లా ఎస్పీ, రావుల గిరిధర్ పేర్కొన్నారు బుధవారం మెన్స్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలో రాజీవ్ చౌరస్తా దగ్గర ప్రేమ్ టైలర్ నానమోని మన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్మెంట్ పై అవగాహన కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఎస్పీరావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రేమ్ టైలర్ షాపులో రెండు జతలు బట్టలు కుట్టించుకున్న కొందరికి ఎస్పీ చేతుల మీదుగా ఉచితంగా హెల్మెంట్ పంపిణీ చేశారు. వనపర్తి పట్టణానికి చెందిన టైలర్ నానా మోని మన్యం పేద కుటుంబంలో పుట్టిన ప్పటికీ వృత్తిరీత్యా బతుకుతెరువు కోసం టైలరింగ్ వృత్తిలో జీవనం కొనసాగిస్తూ ఎదుటివారు క్షేమంగా ఉండాలని ఉద్దేశంతో స్ఫూర్తి వంతమైన పని చేస్తున్నారు అని ఎస్పీఅన్నారు. మన్యం తన దగ్గర కనీసం రెండు జతల బట్టలు కుట్టించుకున్నవారికి హెల్మెంటు బహుకరించి ఆనవాయితీని అలవాటుగా అలవర్చుకున్నారు. వాహనం నడిపే వాహనం దారుడు సురక్షితంగా తన గమ్యానికి చేరేందుకు ఇలాంటి ప్రమాదం జరగకుండా ఉండాలని సదుద్దేశంతో హెల్మెట్లను అందజేస్తున్నారుఅంతేకాకుండా ప్లాస్టిక్ వస్తువులను నివారించడంలో భాగంగా తన వంతు ప్రయత్నంగా ప్రేమ్ టైలర్ షాపు పేరు మీద హెల్మెంట్ అవగాహనపై ముద్రించిన కాటన్ బ్యాగులను పంపిణీ చేశారు.అనంతరం ప్రేమ్ టైలర్‌మన్యం కూతురు బీటెక్ చదువుతున్న కుమారి, కావేరి తన హస్తకళ నైపుణ్యంతో ఎస్పీ చిత్రపటాన్ని పెన్సిల్‌తో అద్భుతంగా గీసి ఎస్పీ కి కానుకగా బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. రోడ్డుపై అడుగు పెడితే చాలు. ప్రమాదం ఏ రూపంలో ముంచుకు వస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొన్నదని చిన్న నిర్లక్ష్యం సైతం భారీ మూల్యానికి దారి తీస్తుందని సుఖవంతమైన ప్రయాణానికి, వేగంగా గమ్యస్థానానికి చేర్చే

వాహనాలు ప్రాణాలను సైతం గాల్లో దీపాల్లా మార్చేస్తున్నాయని, అయితే ప్రమాదాల నివారణకు, ప్రమాదాల నుంచి ప్రాణాలతో బయట పడేందుకు ఏర్పాటు చేసిన సాంకేతిక, రక్షణ వ్యవస్థలను సైతం వాహన చోదకులు తేలిగ్గా తీసుకోవడంతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని. వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం కంటే తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. అలాగే చాలా ప్రమాదాల్లో మరణాల సంఖ్య పెరగడానికి హెల్మెంట్ పెట్టుకోకపోవడం,వాడకపోవడమే కారణమని తెలుస్తోంది. ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెంట్ పెట్టుకుంటే ప్రాణాలు కాపాడుకోవచ్చు.హెల్మెంట్ అన్ని సంధర్భాల్లో దానిని ధరించిన వారి ప్రాణాలను రక్షిస్తాయని చెప్పలేం, కానీ ఏ కాస్త అవకాశం దొరికినా వారిని ప్రాణాపాయం నుంచి బయటపడేసే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.వనపర్తి జిల్లా ప్రజలందరూ విధిగా హెల్మెంట్ ధరించి వాహనాలు నడిపి ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి,వెంకటేశ్వరరావు వనపర్తి సీఐ, క్రిష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై,హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జలేంధర్‌రెడ్డి, ట్రాఫిక్ ఏఎస్సై, నిరంజన్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రసిడెంట్,చిన్నమ్మ తామస్,సకి సెంటర్ కార్య నిర్వాహకురాలు,కవిత, ప్రేమ్‌టైలర్ మన్యం, పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, నవంబరు 19 ప్రభాతవార్త: పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటిలోని తిమ్మరాశి పల్లికి చెందిన పానుగంటి పరుశరాములుకు మంజూరైన రూ.54వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం ఎమ్మెల్యే తన నివాసంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకువరప్రధాయినిగా నిలుస్తోందన్నారు.ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కుధరఖాస్తు చేసుకునేఅవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్‌వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ మనిషి కాదు...మహాశక్తి అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రవి,పలువురు నాయకులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధిపై దృష్టి సారించాలి

- జడ్చర్ల నూతన చైర్‌పర్సన్‌కు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సూచన

మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన చైర్‌పర్సన్ పుష్పలత

జడ్చర్ల, నవంబరు 19, ప్రభాతవార్త: రాజకీయాలు పక్కన పెట్టి పట్టణా భివృద్ధిపై దృష్టి సారించాలని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి నూతన చైర్‌పర్సన్‌కు సూచించారు. నూతన చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవం అయిన కోనేటి పుష్పలత కౌన్సిలర్లతో కలిసి మంగళవారం హైదరాబాద్‌లోని నివాసంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డికి పుష్పలత కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచినందుకు రుణపడి ఉంటానని, పట్టణాభివృకి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. కౌన్సిలర్ల సహకారంతో పట్టణాన్ని ముందుకు నడిపిస్తామని, పేరుకుపోయిన సమస్యలపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. అనంతరం నూతన చైర్‌పర్స న్‌కు లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

అనాథ శరణాలయానికి ఎంపి విరాళం

మాగనూరు,నవంబరు 19 ప్రభాతవార్త: అనాథ శరణాలయానికి కర్నాటక రాష్ట్ర ధర్మస్థల్ ఎంపీ రాజసభ సభ్యులు వీరేంద్ర హెగ్డే రూ.10 లక్షల విరాళం అందజేశారు. మాగనూర్ మండలం నేరడగం పశ్చిమాద్రి విరక్తమఠం పంచమ సిద్ధలింగ మహాస్వాములవారు కోరిన వెంబడే అనాథ శరణాలయానికి రూ.10.00000 పది లక్షల అందించడం జరిగింది. ఈ మేరకు నారాయణపేట జిల్లా కలెక్టర్ స్నిక్త పట్నాయక్‌ను కలిసి ఎంపీ లెటర్‌ను అందించడం జరిగింది. మార్చినెలలో జరిగే జాతరవరకు మఠంలో జరిగే అనాథ శరణాలయం గోశాల గురుమఠం భవనాల ప్రారంభోత్సవం ఉంటుందని మఠం అభివృద్ధికి సహకరించాలని స్వామీజీ కోరారు.

ఉత్సాహంగా బాలోత్సవం

పోటీల్లో బహుతులు పొందిన విద్యార్థినులు

కల్వకుర్తి, నవంబరు19, ప్రభాతవార్త: కల్వకుర్తిలోని మైనార్టీ గురుకుల పాఠశాలో మంగళవారం బాలోత్సవం కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు ఆంగ్లం, ఉర్దూ భాషలో వ్యాసరచన, ఉపన్యాసం పోటీలు నిర్వహించారు. పోటీల్లో భాగంగా మైనార్టీ గురుకుల పాఠశాల నుంచి ప్రతిభ కనబర్చిన 18మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పోటీల్లో భాగంగా న్యూస్ రీడింగ్ ఆంగ్లంలో సింధూజ ప్రథమ బహుమతి, చైతన్య తెలుగులో ద్వితీయ బహుమతి, అర్చన ప్రథమ బహుమతి, శ్లోక భరత న్యాట్యంలో ప్రథమ బహుమతి, నబియా ఫాతిమా, నందిని, అమెరున్, అఫ్‌సనా, కీర్తి, రుబినాతదితరులు ప్రతిభచాటి బహుతులు పొందారు. ఏకపాత్రాభినయం ద్వితీయ బహుమతి, శాస్త్రీయ నృత్యంలో ప్రథమ బహుతి సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆర్ఎల్‌సీ కిరణ్మయి, ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

◆ వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత

వనపర్తి క్రైమ్ నవంబరు 19 ప్రభాతవార్త: డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత పిలుపునిచ్చారు. మంగళవారం వనపర్తిలోని జిల్లా కోర్టు ఆవరణలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుటుంబ తగాదాలు, క్రిమినల్ కేసులు, చిట్కండ్ కేసులు, యాక్సిడెంట్ కేసులు, క్రిమినల్ కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం అయ్యేలా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని, జూనియర్ సివిల్ జడ్జి బి.రవికుమార్, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి. శ్రీలత, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వై.జానకి, డిఎస్పి వెంకటేశ్వరరావు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి. శ్రీనివాసచారి, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ వెంకటరమణ, బాల నాగయ్య, ఉత్తరయ్య, శ్రీదేవి, రఘు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత

మండలంలో కొనసాగుతున్న పశుగణన

**నాగర్‌కర్నూల్ ప్రతిని

మాదకద్రవ్యాలు లేని జిల్లాగా మార్చాలి

◆ నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, నవంబరు 19 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేసి నారాయణ పేట ను మాదకద్రవ్యాలు లేని జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యాన్టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో రెగ్యులర్‌గా ఎన్ పోర్స్ మెంట్ తనిఖీలు నిర్వహించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమా లను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆమె సూచించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకార్నార జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అయితే జిల్లాలో మూడు డ్రగ్స్ కేసులు నమోదు కాగా వాటిలో ఒకటి మద్దూరులో, ఇంకో రెండు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వలస కార్మికులపై నమోదు అయినట్లు డి.ఎస్.పి నల్లపు లింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, కలెక్టరేట్ ఏవో జయసుధ, డిఆర్డిఓ మొగులప్ప, డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, ఎక్సైజ్ అధికారి అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కురుమయ్య.. సల్లగా చూడవయ్యా

◆ దాసంగాలతో స్వామికి మొక్కులు

చిన్నచింతకుంట, నవంబరు 19 ప్రభాతవార్త: శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం స్వామివారి దర్శనానికి జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. కొండ దిగువ నుంచి స్వామి వారి సన్నిధి వరకుప్రధాన మెట్లపై క్యూలైన్లలోనిలుచుని స్వామివారిని దర్శించుకున్నారు. కొండ దిగువన ముఖద్వారం వద్ద భక్తులు కార్తీకదీపం వెలిగించి కురుమయ్యను..సల్లగా చూడవయ్యా అంటూ వేడుకున్నారు. కొండ దిగువన దాసంగాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర మైదానంలో యాత్రికుల కొనుగోళ్లతో దుకాణ సముదాయాలు సందడిగా మారాయి. జాతరలో కాల్చిన మాంసానికి చాలాప్రత్యేకత ఉంటుంది. పట్టణ ప్రాంతాల నుంచి కాల్చిన మాంసాన్ని రుచి చూసేందుకు మాంసం ప్రియులు ప్రత్యేకంగా తరలివస్తారు. జాతరలో సుమారు 40మాంసం దుకాణాలు వెలిశాయి. జాతర ప్రాంగణంలోని పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి పంచాయతీ కార్మికులతో చెత్తాచెదారాన్ని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. ఎలాంటి అంటురోగాలు ప్రబలకుండా ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తున్నట్లు దేవస్థానం చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి తెలిపారు

23న దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు

నారాయణపేట టౌన్, నవంబరు 19 ప్రభాతవార్త: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఈనెల 23న నారాయణపేట జిల్లా కేంద్రంలో మినీ స్టేడియంలో జిల్లాస్థాయి ఆటల పోటీలు జరగనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి, మహిళ శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ నారాయణపేట జిల్లా వారు తెలిపారు. ఆసక్తి కలిగిన దివ్యాంగులు ఉదయం 9 గంటలకు హాజరు కావాలా అన్నారు. జూనియర్స్ విభాగంలో(1017 సం) సీనియర్స్ విభాగం1854 సం విభాగాల్లో పోటీలు నిర్వహించబడును అన్నారు. పోటీలో పాల్గొని దివంగులు సదరం మరియు ఆధార్‌కార్డు తీసుకుని రావాలన్నారు. ఇందులో గెలుపొందిన మొదటి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు. అందులకు (విఐ)1, రన్నింగ్ 2, షార్ట్ పుట్, 3,చెస్ బధిరులకు (హెచ్ హెచ్)1,రన్నింగ్ 2, షార్ట్ పుట్ 3, క్యారమ్స్ శరీరకము (ఓ హెచ్)1, షాట్ పుట్ 2, వీల్ చైర్/ ట్రై సైకిల్ రేస్,3, క్యారమ్స్,బుద్ధి మాంద్యం (యంఆర్)1,రన్నింగ్,2, షాట్ పుట్,3,క్యారమ్స్ క్యాటగిరి వారిగా క్రీడల పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి కలిగిన దివ్యాంగులు క్రీడలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మౌళిక వసతులు కల్పించాలంటూ వినతి

కల్వకుర్తి, నవంబరు 19 ప్రభాతవార్త: ప్రజలకు విద్య,వైద్యం,ఉపాధి,తదితర మౌళిక వసతులతో పాటు భూమిని, ఉపాధిని కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం చారకొండ మండల తహసీల్దార్ సునిత, డిప్యూటీ తహసీల్దార్ విద్యాదరిరెడ్డి లకు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు డిఎస్పీ మండల పార్టీ అధ్యక్షులు చంద్ర శేఖర్ మహారాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం పేద, మధ్య తరగతి ప్రజలైన ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనార్టీ, ప్రజలు విద్య వైద్యం ఉపాధి లేక సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మౌళిక వస్తువులతో పాటు నీటి వసతి గల ఎకరం భూమిని ప్రతి కుటుంబానికి కల్పించాలని డిమాండ్ చేశారు. కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను అందించడంతోపాటు ప్రతి కుటుంబానికి 200 గజాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున, మండల ఉపాధ్యక్షులు మల్లేష్ ,నాయకులు మొగులయ్య, పరశురాములు ,అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారిని నియమించాలి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 19 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాయకులు సమస్యలు పరిష్కరించాలని శాఖ అధికారి రాజేశ్వరికి వినతి పత్రం సమర్పించారు. ఆసంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కుర్మయ్య,బాలీశ్వర్ మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమ శాఖ నుంచి ప్రతి మండలానికి ఒక అధికారిని నియమించాలని కోరారు. డిసెంబర్ 3న జరిగే వికలాంగులదినోత్సవాన్ని మండల కేంద్రాల్లో నిర్వహించాలని కోరారు. అన్ని ప్రభుత్వ కార్యాలయంలో వికలాంగులు ఇబ్బందులు లేకుండా పనిచేసేందుకుర్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన అధికారి రాజేశ్వరి మండల కేంద్రాల్లో అధికారిని నియమించే అంశాన్ని ప్రభుత్వ పరిశీలనకు పంపుతామని, అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం మండల కేంద్రంలో జరుపుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సభ్యులు లక్ష్మణ్ కుర్మయ్య, బాలీశ్వర్, వివిధ వికలాంగుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

పెబ్బేర్ నవంబరు 19 ప్రభాతవార్త: పెబ్బేరు పట్టణంలోని మంగళవారం రోజు శిరిడి సాయిబాబా ఆలయంలో మేక ఎల్లయ్య గురుస్వామి 18సంవత్సరాలు మాలధారణ పూర్తి అవుతున్న శుభ సందర్భంగా వారి శిష్య బృందం 18వపడిపూజ మహోత్సవం పురస్కరించుకొని రక్తదాన ప్రాణదానం తో సమానం అంటూ గురుస్వామికి శిశు బృందం ఇచ్చే చిన్న కానుకగా ఎంతోమంది ప్రాణాలకు తమ రక్తం ఉపయోగపడాలని ఉద్దేశంతో 80 మంది పైగా రక్తదానం చేసి మానవత్వం నిలుపుకున్న పెబ్బేరుయువకులు పాల్గొని రక్తదాన శిబిరంఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసినప్రతి ఒక్క సభ్యునికి గురుస్వామి మేకల ఎల్లయ్యకి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవ సమితి శిరిడి సాయి భజన బృందం పట్టణ యువకులు నాయకులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి

కొత్తకోట నవంబరు19 ప్రభాతవార్త: కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర సమరయోధురాలు జాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు ఉపన్యాస ,వ్యాసరచన, చిత్రలేఖనంపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పరమేష్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో గర్వించ తగ్గ స్ఫూర్తి దాయకమైన మహిళ, 1857లో ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా పాలన వ్యతిరేకంగా పోరాడిన మొదటి స్వతంత్ర సమరంలో ప్రముఖ పాత్ర పోషించిన ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషించతగ్గా విషయమన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్‌గాదంరాణి పరమేష్, ప్రధానోపాధ్యాయులులక్ష్మయ్య, వార్డు సభ్యులు,సురేష్ ఉపాధ్యాయులు బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొదంపల్లి శివాంజనేయ స్వామి ఆలయంలో శివలింగం అపవిత్రం చేయడం దురదృష్టకరం

బాలానగర్, నవంబరు 19 ప్రభాతవార్త: బాలానగర్ మండలం మొదంపల్లి గ్రామ శివాంజనేయ స్వామి ఆలయంలో శివలింగాన్ని అపవిత్రం చేయడం దురదృష్టకరమని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్ తదితరులు అభిప్రాయపడ్డారు. శనివారం రాత్రి జరిగిన సంఘటనపై కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ అధ్యక్షులు తిరుపతి, మండల కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్, వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ నాయక్, బద్రు, బిలియా, లక్ష్మణ్ నాయక్ తదితరులు విచారణ వ్యక్తం చేశారు. దేవాలయాలపై ఇలాంటి సంఘటనలు దురదృష్టకరమని శివలింగాన్ని అపవిత్రం చేసినందున, శివలింగం స్థానంలో నూతన శివలింగం ఏర్పాటుకు తన సొంత ఖర్చులతో విగ్రహాన్ని అందజేస్తానని తిరుపతి హామీ ఇచ్చారు. నిందితులు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

మక్తల్, నవంబరు19 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య నారాయణపేట జిల్లా అధ్యక్షునిగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కర్ని గ్రామానికి చెందిన సంగోజి చక్రధర్ ను ఆయన చిన్ననాటి మిత్రుల ఆధ్వర్యంలో మంగళవారం మక్తల్ పట్టణంలో పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. జిల్లాలోని కళాకారులను వెలికి తీసి నాటకంగానికి మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాజుల ఆశి రెడ్డి, జయానంద్, మారుతి గౌడ్, వెంకట్ రాములు, మురళీధర్‌రెడ్డి, హన్మంతురెడ్డి పాల్గొన్నారు.

ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్లు

◆ గ్రామాలలో ప్రతీ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పనిసరి ◆ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు19 ప్రభాతవార్త: ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పని సరని నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం 2024 సందర్భంగా మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మన మరుగుదొడ్డి –మన ఆత్మ గౌరవం అనే అంశంపై నిర్వహించిన సమావేశానికి నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఈ నవంబర్ 19 నుంచి డిసెంబర్ 10 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలను ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ (ఓడీఎఫ్) ప్లస్ మోడల్ గ్రామాలుగా మార్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నామన్నారు. గ్రామాలలో మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి వాటి నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు సిటిజన్ రిజిస్ట్రేషన్ ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల కోసం 1643 దరఖాస్తులు చేసుకున్నారని, 485 మరుగుదొడ్లు నిర్మాణానికి అనుమతులను మంజూరు చేయబడినయని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ స్థాయి మండల స్థాయి జిల్లాస్థాయిలో ఉత్తమ మరుగుదొడ్లను గుర్తించి ప్రోత్సాహక బహుమతులను ప్రధానం చేయాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు అంగన్వాడీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇదివరకే నిర్మించబడిన మరుగుదొడ్లు వినియోగంలో లేకుంటే వాటిని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటికి డ్రైనేజ్ చివరిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ఇప్పటికే నిర్మాణం చేసుకున్న ప్రజలు వినియోగించుకోకుండా ఇతర అవసరాలకు వినియో గిస్తున్న మరుగుదొడ్లను గుర్తించి వాటిని వ్యక్తిగత

మరుగుదొడ్ల మంజూరు పత్రాలను అదిస్తున్న జిల్లా కలెక్టర్

మరుగుదొడ్లను వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని, అందుకు అవసరమైన గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడ కూడా బహిరంగ మల విసర్జనకు ఆస్కారం లేకుండా, ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో మరుగుదొడ్ల వినియోగంపై రంగోలి, ముగ్గుల పోటీలను నిర్వహించి, అవగాహన కల్పించాలని కోరారు. మల్కాపూర్ గ్రామానికి చెందిన భాగ్యమ్మ, అంజనమ్మ,నరసమ్మ, శ్యామలమ్మ, గుడిపల్లి గ్రామానికి చెందిన నిర్మలలకు మరుగుదొడ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం కలెక్టర్ ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగామరుగుదొడ్ల అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, డీఈఓ గోవిందరాజులు, డిఎంహెచ్ఓ స్వరాజ్య లక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈలు శ్రీధర్ రావు, సుధాకర్ సింగ్, డి డబ్ల్యుఓ రాజేశ్వరి, లబ్ధిదారులు, ఎంపీడీవోలు ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి నవంబరు 19 ప్రభాతవార్త: జిల్లాలో తాగునీరు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి తాగు నీరు, పారిశుధ్య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మరుగుదొడ్లులేని ఇల్లు ఉండకుండా చూడాలని, పేదలకు స్వచ్ఛ భారత్ కింద ఉచిత మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరుగుదొడ్లు లేని ఇళ్ళు జిల్లాలో 365 గుర్తించడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖఅధికారి కలక్టర్ దృష్టికి తీసుకురాగా గుర్తించిన వాటికి వెంటనే మంజూరు చేసి యుద్ధప్రాతిపదికన కట్టించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రాల్లో సామూహిక మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ఎప్పటి కప్పుడు నీటి పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు కలుషితం లేని స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పి.డి. డిఆర్డిఏ ఉమాదేవి, మిషన్ భగీరథ కార్యనిర్వహక ఇంజనీరు మేఘా రెడ్డి, డి.పి ఓ సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, డి.పి ఆర్. ఓ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

నేడు నారాయణ పేట జిల్లాలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

■ నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

నారాయణపేట టౌన్,నవంబరు19 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజా పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్స్‌లో నేడు సాయంత్రం 5 గంటలకు ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఇందులో భాగంగా సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్‌ఆద్వర్యంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై రూపొందించిన సంగీత, నాటక,నృత్య, స్కిట్‌ను ప్రదర్శించనున్నారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్,తో కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి నేటి కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్షించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకుఅన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అంజనా గార్డెన్స్‌లో వేదిక,సౌండ్‌అండ్ లైటింగ్, కళాకారులకు బస, భోజన వసతి ఏర్పాటు చేయాలని, కార్యక్రమానికి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఈ నె ల19 నుంచి డిసెంబర్ 7 వరకు ప్రజాపాలన కళాయాత్ర చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ప్రతి రోజూ జిల్లాలో 3 గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, ఏడాది కాలం లో అమలు చేసిన సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. మండలం, గ్రామాల్లో కళాకారులు పర్యటించే సమయంలో ఎంపిడిఓ లు, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఏర్పాట్లు చేయాలని డి.పి.ఓను ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో జయసుధ, డీ.పి.అర్. ఓ ఎంఏ రషీద్, డిఆర్‌డీ ఓ మొగులప్ప, డీఎస్పీ నల్లపు లింగయ్య, డిపిఓ కృష్ణ, సిపిఓ యోగానంద్,డి ఈ ఓ అబ్దుల్ ఘని, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, డి,జి సి డి ఓ పద్మ నళిని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం

ఖిల్లాగణపురం,నవంబరు 19 ప్రభాతవార్త: పెద్దరికంతో పెద్దలుగా ముందు మనంమారదామని, పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దామని ఉమ్మడి జిల్లా విశ్రాంత విద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రానికి పాదయాత్రగా తరలివచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్టోబర్ రెండవ తేదీనగాంధీజీ జయంతి సందర్భంగా అలంపూర్ జోగులాంబ దేవాలయం నుండి ఉమ్మడి జిల్లాలో విద్యా వ్యాప్తి తోపాటు చెడు అలవాట్లకు దూరం చేసి సమాజ సమస్తాపన కోసం కృషి చేయడం కోసం ప్రజల్ని చైతన్యవంతం చేయడానికి పాదయాత్రను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. తన పాదయాత్ర అక్టోబర్ 2గాంధీ జయంతి సందర్భంగా జోగులాంబ జిల్లా ఉమామహేశ్వరంలో జనవరి 12, 2025 వ సంవత్సరం నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఉమామహేశ్వరం దేవాలయంలో ముగుస్తుందన్నారు. వందరోజుల్లో 1000 కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే సమాజంలో ప్రతి ఒక్కరూ నైతిక విలువలతో ప్రవర్తించాలన్నారు. ముందువిద్యార్థుల తల్లిదండ్రులు పెద్దలు, మేధావులు విద్యావంతులు ప్రజా ప్రతినిధులు వారి ఆలోచనలు ఆశయాలు మారాలన్నారు. వీరి మార్పు ద్వారానే విద్యార్థుల్లో మార్పులు తీసుకువచ్చి సమసమాజ స్థాపన కోసం అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. హింసతో ఏ సమస్యకు పరిష్కారం కనుగొనలేమని అహింసా మార్గంలో ప్రజలందరూ పయనించాలన్నారు. అంతకుముందు ఆయన మండల కేంద్రంలోని బాలుర జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ తో పాటు బాలికల పాఠశాలనుసందర్శించారు. మండల కేంద్రంలోని విద్యార్థులు ఉపాధ్యాయ బృందంతో పాటు పలువురు సామాజిక సేవా కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందినతాజా మాజీ సర్పంచ్ వెంకటరమణ,యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు, బిజెపి నాయకులు కాశన్న సత్యనారాయణ, బుచ్చిబాబు,కోట్ల వెంకటేష్, ఆయా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశ్రాంత జిల్లా విద్యాధికారిని ఆహ్వానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఘనంగా రాచాల జన్మదిన వేడుకలు

కొత్తకోట నవంబరు19 ప్రభాతవార్త: బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్‌గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం కొత్తకోట పట్టణ శివారులోని బిపిఆర్ గార్డెన్స్ లో అభిమానులు ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల సందర్భంగా ముందుగా కొత్తకోట చౌరస్తా నుండి మహిళలు, నాయకులతో పెద్ద ఎత్తుల ర్యాలీతో గార్డెన్ కు చేరుకున్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 22 యూనిట్లు రక్తాన్ని అందించారు. అనంతరం సభను ఉద్దేశించి రాచాల మాట్లాడుతూ మీ అందరి అభిమానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బిసి ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు ఎన్నో అవమానాలు ఇబ్బందుకు సమస్యలు వచ్చాయని వాటన్నిటిని అధికమించి ముందుకు సాగెందుకు మీఅందరి బలమే నాకు కొండంత ధైర్యాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. ఎక్కడ ఏ సమస్య వచ్చిన అధికారులు నాయకులు వస్తారో లేదో తెలియదు కానీ నేను మాత్రం తప్పకుండ వచ్చి మీ సమస్య నా సమస్య అనుకోని పని చేస్తానని హామీ ఇచ్చారు. బిసిల కోసంనా జీవితాన్నే త్యాగం చేశానని బిసిలకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు పోరాడుతూనే ఉంటానని చెప్పారు. ఇప్పటివరకు ఎన్ని ఉద్యమాలు ఎన్ని పోరాటాలు చేశానో మీకు తెలుసనీ అన్నారు. ఇటీవల వరసగా 3,4 అంశాలపై ప్రభుత్వఅధికారులపై ఉద్యమం చేసి సాధించిన విషయం మీకు తెలుసే ఉందని అన్నారు. తెలంగాణ గడ్డపై బిసి జెండా బిసిల రాజ్యాధికారం సాధించే వరకు నాపోరాటం ఆగదని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు శ్రేయోభిలాషులు ఆయా సంఘాల నాయకులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజన్న యాదవ్, మహేందర్ నాయుడు, సంపత్ కుమార్ రెడ్డి, గౌతమ్ శంకర్, సాయిబాబు, వేణు,ముస్తఫా, కాంగ్రెస్, బిఆరెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాచాల జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యనందించాలి

చిన్నచింతకుంట, నవంబరు19 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మండల విద్యాధికారి మురళీకృష్ణ సూచించారు. మంగళవారం మండలంలోని పర్దిపూర్ గ్రామంలో ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలలోనీ విద్యార్థులకు బ్రైబెల్టు, ఐడెంటి కార్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సిఆర్పి విజయ్ సింహా తదితరులు ఉన్నారు.

రాంపూర్ కెనాల్ సర్వే పనులు ప్రారంభం

లింగాల, నవంబరు 19 ప్రభాతవార్త: మండలంలోని రాంపూర్ లో ఏర్పాటు చేసే రాంపూర